

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 14 , మంగళవారం . 29 - 09 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/ , సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్



లోకల్ రిజర్వేషన్‌పై సుప్రీం క్లారిటీ

తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టత
తెలంగాణలో లోకల్ రిజర్వేషన్‌కు సంబంధించి సుప్రీంకోర్టు మరోసారి స్పష్టతనిచ్చింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని అత్యున్నత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28: తెలంగాణలో లోకల్ రిజర్వేషన్‌కు సంబంధించి సుప్రీంకోర్టు మరోసారి స్పష్టతనిచ్చింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే అని పేర్కొంది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈరోజు సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అంకిత వేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.ఈ నిబంధన ఏకపక్షంగా ఉందన్న వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత

తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత



నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన
స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 28: జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఐదుసార్లు షూటాఫ్‌లలో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.ఆసియా క్రీడల్లో ఈరోజు(సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన

యూపీఐ ఛార్జీలపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ..

అక్టోబర్ 15 నుంచి అమలు

- యూపీఐ లావాదేవీలపై 0.4% ఛార్జీల విధింపుపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ
- అక్టోబర్ 15 నుంచి కొత్త నిబంధనల అమలుకు మార్గం సుగమం
- రూ.2,000 దాటిన మర్చంట్ చెల్లింపులపై మాత్రమే ఈ ఛార్జీ వర్తింపు
- సాధారణ, వ్యక్తిగత లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని స్పష్టత
- ఛార్జీల విధింపుపై వివరణ ఇవ్వాలని కేంద్రం, ఆర్‌బీఐకి కోర్టు నోటీసులు





యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే నిర్దిష్ట లావాదేవీలపై 0.4% ఛార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అక్టోబర్ 15 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వాటిని నిలిపివేయాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై నేడు విచారణ చేపట్టింది. ఈ నిర్ణయంతో షెడ్యూల్ ప్రకారమే కొత్త ఛార్జీల అమలుకు మార్గం సుగమమైంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఛార్జీల విధింపుపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సహా ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ముఖ్యంగా ఈ కొత్త ఛార్జీల విధింపునకు గల ప్రాతిపదికను వివరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కేంద్రాన్ని కోరింది.

కొత్త నిబంధనల ప్రకారం ఛార్జీల స్వరూపం

సెప్టెంబర్‌లో జారీ చేసిన నోటిఫికేషన్ల ప్రకారం, వ్యక్తుల నుంచి వ్యాపారులకు (పీ2బీ) చేసే రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై 0.4% 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) వర్తిస్తుంది. రూ.75,000, ఆపైబడిన లావాదేవీలకు గరిష్ఠంగా రూ.300 ఛార్జీ ఉంటుంది. అయితే, ఈ ఛార్జీల ప్రభావం సాధారణ వినియోగదారులపై ఎక్కువగా ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.వ్యక్తుల మధ్య (పీ2పీ) జరిగే యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవు.
వ్యాపారులకు చేసే రూ.2,000 లోపు చెల్లింపులు పూర్తిగా ఉచితం.

ఎవరికి మినహాయింపు?

యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ.1 లక్ష వరకు చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు సున్నా-ఎండీఆర్ నిబంధన వర్తిస్తుంది.
అత్యావసర సేవలకు ఫ్లాట్‌గా రూ.5, క్యాపిటల్ మార్కెట్ లావాదేవీలకు 0.02% చొప్పున తక్కువ ఛార్జీలు వర్తిస్తాయి.

ఇది పన్ను కాదు, సెటిల్‌మెంట్ ఫీజు: కేంద్రం

కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఈ కొత్త ఛార్జీల వల్ల దాదాపు 96% మర్చంట్ లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే పన్ను కాదని, కేవలం పేమెంట్ సిస్టమ్‌లో భాగమైన ఒక సెటిల్‌మెంట్ ఫీజు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ ఛార్జీలు నేరుగా వినియోగదారుల నుంచి వసూలు చేయరని ఆయన వివరించారు. ప్రస్తుతం స్టే ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ, కేంద్రం ఇచ్చే వివరణ అనంతరం సుప్రీంకోర్టు ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోనుంది.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్.. 372 కుటుంబాలకు నెరవేరిన సొంతింటి కల


'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో 372 మందికి పట్టాల పంపిణీ
కుంచనపల్లిలో లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన మంత్రి నారా లోకేశ్
నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందన్న

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పట్టాల సమస్యను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ భూముల

టీజీపీఎస్సీ కీలక ప్రకటన.. పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల
అక్టోబర్, నవంబర్ నెలల్లో పరీక్షల నిర్వహణ
అసిస్టెంట్ సైంటిస్ట్, ఏఈఈ, డీఈవో పోస్టులకు తేదీల ఖరారు
కంప్యూటర్ ఆధారిత విధానంలో జరగనున్న పరీక్షలు

తెలంగాణలో 41 కొత్త బార్లకు గ్రీన్ సిగ్నల్.. నేటి నుంచి దరఖాస్తుల ఆహ్వానం



తెలంగాణలో కొత్త బార్ అండ్ రెస్టారెంట్లకు నోటిఫికేషన్ జారీ
దరఖాస్తుకు లక్ష రూపాయల నాన్-రిఫండబుల్ ఫీజుగా నిర్ణయం
అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ, 16న లాటరీ ద్వారా కేటాయింపు
కొత్త బార్ల ద్వారా ప్రభుత్వానికి రూ.14.62 కోట్ల

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది.

ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్.. 372 కుటుంబాలకు నెరవేరిన సొంతింటి కల

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పట్టాల సమస్యను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ భూముల సమస్యల పరిష్కారం కోసం సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల దశాబ్దాల కలను నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు రెండు విడతలుగా పట్టాల పంపిణీ పూర్తి చేశారు. తొలి విడతలో 3,002 మందికి, రెండో విడతలో 2,634 మందికి పట్టాలు అందజేశారు. ఈ రెండు విడతల్లో కలిపి సుమారు రూ. 2 వేల కోట్ల విలువైన భూములకు ఉచితంగా శాశ్వత హక్కులు కల్పించారు. అటవీ, ఇరిగేషన్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంత్రి లోకేశ్ ఈ కార్యక్రమాన్ని వేగంగా అమలు చేస్తున్నారు.

టీజీపీఎస్సీ కీలక ప్రకటన.. పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల

తెలంగాణలోని నిరుద్యోగులకు కీలక సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరీక్షల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. లక్షలాది మంది అభ్యర్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పలు కీలక పోస్టులకు సంబంధించిన పరీక్షల తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది.విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టులకు అక్టోబర్ 24న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్షలు నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఆర్ అండ్ బీ శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టులకు నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి.పాఠశాల విద్యాశాఖకు చెందిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి నవంబర్ 12, 13 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ షెడ్యూల్ విడుదలవడంతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

తెలంగాణలో 41 కొత్త బార్లకు గ్రీన్ సిగ్నల్.. నేటి నుంచి దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణలో కొత్త బార్ అండ్ రెస్టారెంట్లకు నోటిఫికేషన్ జారీ
దరఖాస్తుకు లక్ష రూపాయల నాన్-రిఫండబుల్ ఫీజుగా నిర్ణయం
అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ, 16న లాటరీ ద్వారా కేటాయింపు కొత్త బార్ల ద్వారా ప్రభుత్వానికి రూ.14.62 కోట్ల వార్షిక ఆదాయం అంచనా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 14, ఇతర మున్సిపాలిటీల్లో 27 బార్ల ఏర్పాటు

తెలంగాణలో కొత్తగా 41 బార్ అండ్ రెస్టారెంట్ల (2బీ) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరితో కూడిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలో 14, రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో 27 బార్లకు లైసెన్సులు మంజూరు చేయనున్నారు.

ఆసక్తి ఉన్నవారు ఒక్కో దరఖాస్తుకు లక్ష రూపాయల నాన్-రిఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. నేటి నుంచి అక్టోబర్ 12 వరకు ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్టోబర్ 16న ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతిలో విజేతలను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారు లైసెన్స్ తీసుకోకపోతే లేదా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.5 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.ప్రాంతాన్ని బట్టి వార్షిక బార్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను (బీఈటీ) నిర్ణయించారు. టీసీయూఆర్ పరిధిలోని బార్లకు రూ.44 లక్షలు, బోధన్ వంటి కొన్ని ప్రాంతాలకు రూ.42 లక్షలు, మిగిలిన మున్సిపాలిటీల్లో రూ.30 లక్షలుగా రుసుము ఖరారు చేశారు. ఈ 41 కొత్త బార్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏటా సుమారు రూ.14.62 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నోటిఫికేషన్ ద్వారా దేవరకద్ర, ఎల్లంపల్లి, మద్దూరు, గుమ్మడిదల వంటి ప్రాంతాల్లో తొలిసారిగా బార్లు ఏర్పాటవుతున్నాయి. వీటితో పాటు చేవెళ్ల, మొయినాబాద్, కొడంగల్, పరిగి, అశ్వరావుపేట, కల్లూరు, మక్తల్, నర్సంపేట, స్టేషన్ ఘన్‌పూర్, ములుగు వంటి పలు మున్సిపాలిటీల్లోనూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా సుమారు 1,185 బార్లు ఉండగా, ఒక్క హైదరాబాద్‌లోనే 657 బార్లు ఉన్నాయి.

ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 28: జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఐదుసార్లు షూటాఫ్‌లలో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

ఆసియా క్రీడాల్లో ఈరోజు(సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.

తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టత

తెలంగాణలో లోకల్ రిజర్వేషన్‌కు సంబంధించి సుప్రీంకోర్టు మరోసారి స్పష్టతనిచ్చింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28: తెలంగాణలో లోకల్ రిజర్వేషన్‌కు సంబంధించి సుప్రీంకోర్టు మరోసారి స్పష్టతనిచ్చింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే అని పేర్కొంది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈరోజు సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అంకిత వేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.ఈ నిబంధన ఏకపక్షంగా ఉందన్న వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులకే స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం గతంలో విడుదల చేసిన జీవోను సుప్రీం ధర్మాసనం మరోమారు సమర్థించింది.

సిరిసిల్ల సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- జగిత్యాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలి
- నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్వహించనున్న పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలు, బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జగిత్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, నాయకులు, కార్యకర్తల తరలింపు తదితర అంశాలపై చర్చించారు.నియోజకవర్గంలోని ప్రతి మండలం, పట్టణం, గ్రామం నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పెద్ద సంఖ్యలో సిరిసిల్లకు తరలివెళ్లేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండలాల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






ఓటుకు నోటు కేసు: సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

- ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట
- రూ. 50 లక్షల ఈడీ అటాచ్‌మెంట్‌ను రద్దు చేసిన అప్పిలేట్ ట్రైబ్యునల్
- డబ్బు ఏసీబీ అధీనంలో ఉన్నందున జప్తు చెల్లదని తీర్పు
- రేవంత్ రెడ్డి సహా మరో ముగ్గురికి అనుకూలంగా ఉత్తర్వులు

2015 నాటి సంచలనాత్మక 'ఓటుకు నోటు' కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జారీ చేసిన రూ. 50 లక్షల ఆస్తుల జప్తు (అటాచ్‌మెంట్) ఉత్తర్వులను అప్పిలేట్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. రేవంత్ రెడ్డితో పాటు ఈ కేసులోని ఇతర నిందితులకు కూడా అనుకూలంగా ఈ తీర్పు వెలువడింది.జస్టిస్ మునీశ్వర్ నాథ్ భండారీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసులో స్వాధీనం చేసుకున్న రూ. 50 లక్షల నగదును ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సీజ్ చేసి, ట్రయల్ కోర్టులో జమ చేసిందని పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ట్రైబ్యునల్, వివాదాస్పద నగదు ఇప్పటికే కోర్టు అధీనంలో ఉన్నప్పుడు, దానికి సమానమైన మరో మొత్తాన్ని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జప్తు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. నిందితులు ఆ ఆస్తులను బదిలీ చేసే అవకాశం లేనందున ఈడీ అటాచ్‌మెంట్ అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది.2015లో రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఈ కేసు నమోదైంది. నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ. 5 కోట్ల ఒప్పందంలో భాగంగా రూ. 50 లక్షల అడ్వాన్స్ ఇవ్వజూపారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఆ రూ.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ తెలిపింది. ఈ ఏసీబీ కేసును ఆధారంగా చేసుకునే ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఆస్తులను అటాచ్ చేసింది. ఈడీ అటాచ్‌మెంట్‌ను ఖరారు చేస్తూ 2022లో వెలువడిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్, రుద్ర శివకుమార్, ఉదయ్ సింహా, బిషప్ హ్యారీ సెబాస్టియన్ అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది.





మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య :62...

జగిత్యాల, (మణి సాక్షి) కలెక్టరేట్ న్యూస్ సెప్టెంబర్ 29:



ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబఢిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. వై ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనోత్సవాల్లో విశేష సేవలందించిన ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులకు ప్రశంసపత్రాలు పోలీసులతో సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి నిమజ్జనోత్సవాల ప్రశాంత నిర్వహణకు సహకారం

సేవా స్ఫూర్తితో ముందుకు వచ్చిన 107 మందిని అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్.....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 29:



జగిత్యాల జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించడంలో పోలీస్ శాఖకు సహకరిస్తూ విశేష సేవలు అందించిన ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్-ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నిమజ్జన బందోబస్తులో పాల్గొన్న 107 మందికి ప్రశంస పత్రాలను అందజేసి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో పాటు సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావడం అభినందనీయమని అన్నారు. గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా నిమజ్జన ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, శోభాయాత్ర మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ సిబ్బందితో సమన్వయంతో ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు.వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, ట్రాఫిక్‌ను నియంత్రించడం, శోభాయాత్ర మార్గాల్లో ప్రజలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు పోలీసులకు అవసరమైన సహకారం అందించారని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భవిష్యత్తులో పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించేందుకు ఆసక్తి చూపితే, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విషయంలో పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.ప్రశంస పత్రాలు అందుకున్న ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులు తమ సేవలను గుర్తించి ప్రోత్సహించినందుకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిర్వహించే కార్యక్రమాల్లో భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ , ఇన్స్పెక్టర్ లు కరుణాకర్, ఆరిఫ్ అలీ ఖాన్,వేణు,ఎస్.ఐ లు కుమారస్వామి,మహేష్, సుప్రియా, వాల్మీకి సేవా భారతి నుశీడి సుబ్రహ్మణ్యం,సంపూర్ణ చారి, 9వ బెటాలియన్ ఎన్‌సీసీ అదికారులు రాజు , ఎస్‌కేఎన్ఆర్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాల్మీకి ఆవాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి నగర్ లో విష జ్వరాల కలకలం - రంగంలోకి వైద్య శాఖ

నిల్వ నీటితోనే డెంగ్యూ, మలేరియా ముప్పు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. అర్చన

19వ వార్డులో ఇంటింటి జ్వర సర్వే - అవగాహన కల్పించిన అధికారులు...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 29:



జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు మహాలక్ష్మి నగర్ లో విష జ్వరాల నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వరుసగా జ్వర కేసులు నమోదవుతున్న నేపథ్యంలో సోమవారం ప్రత్యేక వైద్య బృందంతో ఇంటింటి సర్వే నిర్వహించారు.జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా. అర్చన, మోతె వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, డాక్టర్. స్రవంతి ఆధ్వర్యంలో మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్లు సత్యనారాయణ, ఆవారి శ్రీధర్, నర్సింగ్ ఆఫీసర్ సుజన్ కుమార్, ఏఎన్ఎం శిరీష, ఆశా కార్యకర్తలు మంజుల, లావణ్యలు ఇంటింటికి తిరిగారు.ప్రతి ఇంట్లో జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి, వారికి మందులు అందజేశారు. ఇంటి పరిసరాలు, డాబాలపై, కూలర్లు, పాత టైర్లు, పూల కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. దోమల లార్వా ఉన్న నీటి నిల్వలను గుర్తించి తొలగించారు.ఈ సందర్భంగా డా. అర్చన మాట్లాడుతూ..వర్షాకాలం ముగిసి చలికాలం మొదలయ్యే సమయంలో వాతావరణ మార్పుల కారణంగా విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, వైరల్ జ్వరాలు వేగంగావ్యాపిస్తాయన్నారు. ఇంట్లో నిల్వ ఉన్న మంచినీటిలోనే డెంగ్యూ దోమలు గుడ్లు పెడతాయని, ఒక్క దోమ వందలాది మందికి వ్యాధిని వ్యాపింపజేస్తుందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి ఫ్రిజ్ వెనుక, కూలర్లు, నీటి ట్యాంకులు, కుండీల్లో నీటిని శుభ్రం చేయాలన్నారు. పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమలు కుట్టకుండా పూర్తి చేతులు కలిగిన దుస్తులు ధరించాలని, నిద్రించే సమయంలో దోమతెరలు వాడాలని సూచించారు.జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయవద్దని, సొంత మందులు వాడకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల జ్వరాలకు ఉచితంగా పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.ప్రజలందరూ సహకరిస్తేనే విష జ్వరాలను పూర్తిగా నియంత్రించగలమని అర్చన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విలేఖరి మృతి...

నారాయణపేట జిల్లా మాగనూరు(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 29: మాగనూరు మండల కేంద్రానికి చెందిన కావలి వాబయ్య పత్రిక విలేఖరి గురువారం రోజు అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఆయనను హుటాహుటిగా , మహబూబ్ నగర్ జిల్లా ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమితం తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందటంతో తోటి పాత్రికేయ మిత్రులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి పాత్రికేయ మిత్రులు స్నేహితులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



జీవితంపై విరక్తితో వివాహిత ఆత్మహత్య...

జగిత్యాల:(మణి సాక్షి) క్రైమ్ న్యూస్ సెప్టెంబర్ 29:జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం, శంకర్రావుపేట గ్రామంలో నివాసం ఉంటున్న గాజుల లత ఎ/శే సురేష్, వయసు: 48 సంవత్సరాలు కుల: మున్నూరు కాపు, కూలి పని చేస్తూ జీవిస్తుంది.మృతురాలు గత కొన్ని సవత్సరాలుగా క్యాన్సర్ గడ్డలతో బాధ పడుతూ జీవితంపై విరక్తి చెంది తేదీ: 28-09-2026 రోజున సమయం అందాజా ఉదయం 06:00 ప్రాంతంలో తన వ్యవసాయ బావి లో దూకి ఆత్మహత్య చేసుకొని మరణించింది. ఈ ఘటనపై మృతురాలు తమ్ముడు గోలి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.ఐ.ఎం. కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 29:

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



సార్ ఏకపక్ష విధానానికి వ్యతిరేకంగా జిల్లా కాంగ్రెస్ నిరసన....

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29:

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సార్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, ఏకపక్ష విధానాన్ని నిరసిస్తూ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తదితరులు పాల్గొని సార్ విధానంపై నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో డి ఆర్ ఓ ప్రసాద్, ఆర్డీవో. మధుసూదన్ కి వినతిపత్రం అందజేశారు. అర్హులైన పౌరుల ఓటు హక్కును కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ దినేష్, టి పి సి సి. నాయకులు కృష్ణారావు, బండ శంకర్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

భగత్ సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

- మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్...

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 29:

జగిత్యాల పట్టణంలోని మోచి బజార్‌లో భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో చిన్న వయసులోనే భగత్ సింగ్ చూపిన నిబద్ధత, దేశభక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జ్యోతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరవింద్, భానుతేజ, సన్నీ, నాయకులు శేఖర్, పవన్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి పోటీలకు లక్ష్మీపూర్ విద్యార్థులు....

జగిత్యాల రూరల్:(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 29:

ఆటిక్యా పాట్యా క్రీడలో జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున జగిత్యాల మండలం లక్ష్మీపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.లక్ష్మీపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అల్లె సహస్ర, 7వ తరగతి చదువుతున్న అల్లె వేదాంశ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ మల్లీశ్వరి తెలిపారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, గ్రామ సర్పంచ్ నల్ల కవిత--స్వామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు



ట్రస్ట్ మా ఆధ్వర్యంలో ఉత్తమ కరస్పాండెంట్ ఉత్తమ టీచర్ కు సన్మానం..

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29:

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వా కోడూర్ గ్రామంలోని గంగెయ పాఠశాలలో విద్య బోధనలు చేస్తున్న వారికి జగిత్యాల జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో మునిగాల మల్లేశం కు ఉత్తమ కరెస్పాండెంట్. గందె శశాంకను ఉత్తమ టీచర్ గా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ట్రస్మా ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ట్రస్మ నాయకులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు



సారలో అక్రమాలకు తావులేకుండా పారదర్శకత పాటించాలి

కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఆగ్రహం....

జగిత్యాల జిల్లా: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29:.

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సార్ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్న అక్రమాలు, ఏకపక్ష విధానాన్ని నిరసిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మద్దతు తెలిపారు. సార్ ప్రక్రియలో ఓటర్లకు ఎదురవుతున్న ఇబ్బందులు, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డి ఆర్ ఓ. ప్రసాద్, ఆర్డీవో. మధుసూదన్లకు వినతిపత్రం అందజేశారు.

ఓటు హక్కును కాపాడాలి: ఆడువాల జ్యోతి లక్ష్మణ్

ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని అన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.

సార్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపు, నోటీసులు, అభ్యంతరాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన అంశాలపై పూర్తి పారదర్శకత అవసరమన్నారు. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే దాని నిర్ణయాలు, చర్యలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు.

ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో కలగకుండా ఎన్నికల సంఘం వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, ఓటు హక్కు అత్యంత కీలకమైన అంశాలు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు. సార్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలను సమగ్రంగా పరిశీలించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలి" అని జ్యోతి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు, రాజ్యాంగబద్ధ సంస్థల్లో పనిచేసే అధికారులు రాజకీయ పక్షపాతానికి దూరంగా ఉండి తమ బాధ్యతలను నిష్పాక్షికంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశ పారదర్శకంగా ఉంటేనే ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

సార్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అభ్యంతరాలను పరిశీలించి, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. సార్ విషయంలో ఏకపక్ష విధానం అనుసరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ దినేష్, టి పి సి సి.నాయకులు కృష్ణ రావు, బండ శంకర్,ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ లు, మండల పార్టీ అధ్యక్షులు సర్పంచులు కౌన్సిలర్ లు మార్కెట్ చైర్మన్ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని సార్ ప్రక్రియపై తమ నిరసనను వ్యక్తం చేశారు.





శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం మార్పులు ఉన్నాయి..

ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం, జీర్ణోదరణకు శృంగేరి పీఠాధిపతుల అనుమతి..

ఆలయం ప్రారంభోత్సవానికి రావాలని జగద్గురులను ఆహ్వానించిన మంత్రి..పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ చేయాలని నిర్ణయం.....

జగిత్యాల/ధర్మపురి: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29:

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలోని శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ, జీర్ణోదరణ శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం మార్పులు ఉన్నాయని శృంగేరి పీఠాధిపతి జగద్గురులు అన్నారు. ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కొరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో శ్రీనివాస్ తో ధర్మపురి అగ్రహారం పెద్దలు సోమవారం శృంగేరి పీఠాధిపతి జగద్గురు స్వాముల వారిని సోమవారం దర్శించుకొని ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి పునరుద్ధరణ కోసం చేపడుతున్న పనులను వివరించారు.

ఈసందర్భంగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ జీర్ణోదరణ కు సంబంధించిన పత్రాలను జగద్గురులకు అందజేశారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ శాస్త్ర, సాంప్రదాయాల ప్రకారం ఉందని నిర్మాణ పనులు ప్రారంభించాలని జగద్గురు స్వాములవారు అనుమతి ఇచ్చినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం ఇటీవల రూ. 10 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవల భూమి పూజ పనులు నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శృంగేరి చేరుకున్న బృందం సభ్యులు ఆలయ విస్తరణకు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం చేపడుతున్న పనులను జగద్గురువులకు వివరించారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం ఉన్నాయని పనులు ప్రారంభించి వచ్చే గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేయాలని జగద్గురులు సూచించారు.

ధర్మపురి లోని శ్రీ యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని జగద్గురులు సూచించగా 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్. జగద్గురువులకు వివరించారు. శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తి అయిన తర్వాత ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని జగద్గురులను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానించారు. మంత్రి ఆహ్వానం మేరకు ఉగ్ర నరసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని జగద్గురులు మాట ఇచ్చారు. శ్రీ యోగ నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులను గోదావరి పుష్కరాలు ముగిసిన వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా జగద్గురులు మంత్రి లక్ష్మణ్ కుమార్ ని ఆదేశించారు.

జగద్గురుల ఆదేశాలతో పుష్కరాల అనంతరం నిధులు మంజూరు చేయించి శ్రీ యోగా నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు సైతం చేపడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కి తీర్థ ప్రసాదాలతో పాటు శేష వస్త్రాలను జగద్గురులు అందజేశారు ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు అనుమతి ఇవ్వడంతో పనులు ఉపందుకోనున్నాయి.



